Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

శేషగిరిరావు, చల్లా

స్వరాజ్యసాధన

మచిలీపట్టణము, 1921

Record no. 771

Śēṣagirirāvu, Callā

Svarājyasādhana

Macilīpaṭṭaṇamu, 1921

Record no. 771

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

శేషగిరిరావు, చల్లా.

స్వరాజ్యసాధన / చల్లా శేషగిరిరావు పంతులుగారిచే రచియింపబడినది.- మచిలీపట్టణము : నవయుగ గ్రంథమాల, 1921.

39, ii p. ;16 cm.

Record no. 771

Śēṣagirirāvu, Callā.

Svarājyasādhana / Callā Śēṣagirirāvu Pantulugāricē raciyimpabaḍinadi.- Macilīpaṭṭaṇamu : Navayuga Granthamāla, 1921.

39, ii p. ;16 cm.

Record no. 771

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

చరిత్ర

స్వరాజ్య సాధన

S.NO: 430

Ac.no: 10896

~~361~~ 771

8- JAN 1992

Shoo 430
Acc no 10896

నవయుగ గ్రంధమాల

ఉద్దేశ్యము.

దేశాభ్యుదయమున కావశ్యకములయిన గ్రంథము లచ్చువేయించి, భారతప్రజల స్వాతంత్ర్యప్రియులుగ నొనర్చుటయే మాయుద్దేశ్యము. అన్యదేశములందు ప్రజలెట్లు స్వాతంత్ర్యమునకై తమ ప్రాణధనంబుల నర్పించిరో యున్నను చరిత్రాంశముల గ్రంథమూలముల దెల్పెదము.

ఇట్లు

సంపాదకుడు.

నవయుగగ్రంథమాల.

పుష్పము ౫

స్వరాజ్యసాధన

చల్లా శేషగిరిరావు పంతులుగారిచే రచియింపబడినది.

నవయుగగ్రంధమాలవారిచే ప్రకటితము.

సుధర్మ ముద్రాలయమునందు ముద్రితము, మచిలీపట్టణము.

సర్వస్వామ్యసంకలితము.

1921.

[వెల 2 అణాలు

తొలిపలుకు

—:O:—

కార్యోత్సాహమును పెంపొందించుట కేమోయనునట్లు, శేషగిరిరావు పంతులుగారు నాయందభిమానముంచి తమగ్రంథమును మాగ్రంథమాలలో పంచమపుష్పముగనొసం గిరి. వారికంతయు మేము కృతజ్ఞులము. శేషగిరి రావు పంతులుగారి దేశసేవానిరతి యెల్లరకును విదితమే. ఆంధ్రపత్రికమూలమున వారు కావించు చున్న కృషి వర్ణనాతీతము. అట్టివారిచే రచియింపబడిన గ్రంథమును మావంటి యువకులు విమర్శించుట మహాస్యాస్పదము.

పంతులుగారి భాషానడవడికనుగాని, జ్ఞానసంపత్తినిగాని విమర్శింపబూనము. కాని భారతయువకులకుమాత్ర మీసమయమును చేబుచ్చుకొని యొకవిషయమును దెల్పెదము. స్వరాజ్య సాధనపలువిధములు. కాని నేడఖిలభారతదేశ

మునువ్యాపించి ప్రపంచమునంతను తల్లడిల్ల చేయుచున్న సహాయనిరాకరణ తత్వమును గ్రహించిన వారతిస్వల్పము. కాలపరిస్థితులా తారుమారగుచున్నవి. నాటము స్వరాజ్య ముదెచ్చువాయని హేళనగావించిన దినము లుగతించినవి, ఉద్యమముజోలికిపోకముభావము వహింపదలచిన ప్రభుత్వమువారా, నిరోధమే ల్లాంచి తగుసాధనమార్గమును గాంచజాలక జాతీయవాదులపై దాడివెడలుచున్నారు. ఒక వైపున గాంధిమహాత్ముడు మరణమునకు సంసిద్ధుడై శాంతియుతమగుదాడిని సలుపనున్నాడు. ఇదియునొకవిధమగు నగ్నియే. ఇట్టిఅగ్నికణముల రగుల్కొనుచున్న దినములలో, వివేకముగల భారతీయుడెవ్వరైనను తటస్థముగ నూరకుండజాలడు. మనబాధ్యతను మనముగుర్తెరింగి భారతమాతకు సేవజేయుచు నీమహాయజ్ఞమునకు యువకులమగు మనము తోడ్పాటు నొసంగ

వలదా? అఖిలభారతదేశయువకులారా, ఈజిప్టులోని బాలబాలికలు స్వరాజ్యమునకై పెనగులాడుచుండ, కొరియాదేశములోని యువకులు దేశముకొరకు త్యాగము మిన్నుముట్టునట్లు వెదజల్లుచుండ, మనము మనదేశముకొరకెంత త్యాగము కావించితిమో హృదయముపై జేయివైచుకొని, ఆత్మపరిశోధనగావించుచుండవలదా? సకలసస్యశ్యామలమై, వీరాంగవీరులకు, కవిపుంగవులకు, గానవిద్యావిశారదులకు మహానిలయమై, యెన్నడును యెచ్చటను కనివినియెరుగని జ్ఞానసంపత్తితో దనరారుచు, వేదములకు పుట్టినిల్లై ఒకప్పుడు మహోన్నతనుపొందినట్టి యీభారతదేశము నేడు శాంతిసముద్రమున మునిగియుండ, ఉడతాభక్తిని మనముగూడజూపవలదా? ఎపుడు మన భాధ్యతను మనము నిర్వర్తింతుమో అపుడే స్వరాజ్యసాధన సాధ్యమగుననుట నిస్సంశయము.

ఇట్లు

విన్నవించువిధేయుడు,

గోవిందరాజు వెంకటకృష్ణారావు.

స్వరాజ్యసాధన.

"స్వరాజ్యము నాజన్మస్వత్వము. నాకది లభించితీరును." "హిందూదేశము స్వేచ్ఛను బొందదలచిన, స్వేచ్ఛగ నుండగలదు." "మీ భావిస్థితి, మీ హస్తములందే నిలిచియున్నది, మీరు స్వతంత్రులుగ నుండదలచిన స్వతంత్రులు గాగలరు." లోకమాన్యతిలకు.

స్వరాజ్యసిద్ధి భారతీయుల దృఢసంకల్పము ననుసరించును. లోకమాన్యుడు దెలిపినటుల స్వరాజ్యము భారతీయుని జన్మస్వాతంత్ర్యము. దానినెవరును తీసివేయజాలరు. మనోనిశ్చయమున్నయెడల అది తప్పకసిద్ధించును. భావము బలపడవలెను. పరాధీనుడ ననుకొను వ్యక్తికి పరాధీనత ప్రాప్తించును. తాను పరాధీనుడను కాను, అని దృఢనిశ్చయముగల వానికి, పరా

ఆనందము బ్రహ్మస్వరూపము, బ్రహ్మానందము పొందుటకు భారతవర్షము తపమాచరించి ధన్యత గాంచెను. స్వరాజ్యానందము ననుభవించుటకు మరల తపమాచరించుచున్నది. ఆతపస్సు ఫలించులోపల, విఘ్నములు తటస్థింపకుండ జూచుట భావ్యము. కష్టములనందరును భరింప బని లేదు. త్యాగశీలురు పలుకష్టముల ననుభవించి యుండిరి. లోకమాన్యుడు స్వరాజ్యముకొరకు అర్పణజేసెను. యువజనులనేకులు, అర్పణజేసిరి. ప్రముఖులు పలువురు కష్టముల నధికముగ భరించుచున్నారు. గాంధిమహాత్ములు అన్నిటికిని సంసిద్ధులై చరించుచున్నారు. అనేకులు తమ సంసిద్ధతనుజూపి పాటుబడుచున్నారు. వీరందరును గనుబరచెడి త్యాగభావము మూలమున ప్రజలదుఃఖము దొలగిపోగలదు. ప్రజలను దుఃఖపథమునగాక, సుఖపథముననడుపుట లాభదాయకము. దుఃఖపథమున నడుచుచో, వారు స్వరా

జ్యలక్ష్యమును మరచిపోవుటకు వీలగును. వారి మనస్సుకష్టములపై లగ్నమైయుండి, నిరాశజెంద వచ్చును. నిరాశ జెందినపిమ్మట, వారు లక్ష్యమువంకకు మరలమనమును మరలించుట కష్టము ప్రజాసామాన్యము ఒక్కదారినే నడువ నభిలషించెదరుగాని, పలుత్రోవలనడువ ప్రయత్నింపరు. విద్యావంతులవలె కష్టమునందును సుఖముజూచుటకువారు సామాన్యముగ నిష్టపడరు. సుఖమాశించుచున్నపుడు, సాధ్యమగునంతవరకు, ప్రజలను సౌఖ్యపథమున నడిపించుటయే శ్రేయస్కరము. అన్నిమార్గములలోను అహింసామార్గము సౌఖ్యదాయకమై యొప్పారుచున్నది. భావబలమువలన స్వరాజ్యము సిద్ధించుచున్నపుడు, బాహ్యోపకరణములతో అంతగబనియుండదు. శత్రువులనుగూడ ప్రేమింపవలెననియు, వారికి కీడుజేయగూడదనియు, అహింసా సిద్ధాంతము బోధించుచున్నది. ఇతరులపకారముచేసిన ప్రత్య

ప్రకోపము సేయవలదని బోధించుచున్నది. ధర్మపథమున నడుచుచున్నపుడు, దౌర్జన్యమునకితరులు పాల్పడినను, దానిసహించి, ధర్మమే తుదకు జయించునను విశ్వాసముతో తనవిధిని సంతసపూర్వకముగ భరింపవలయునని, బోధించుచున్నది. దౌర్జన్యమును యితరులయెడ నెటుల ప్రయోగింపగూడదో, యితరులనుండి దానినెటులయినను పొందుటకును ప్రయత్నింపరాదు. ఇతరులనుపీడింపకుండుట అహింసకెటుల ముఖ్యమో, ఇతరులు తమను పీడింపకుండజూచుట అహింసకటులనే ముఖ్యము. అహింసామార్గము సౌమ్యమార్గము. సౌఖ్యమార్గము. ప్రజాసామాన్యమునకీమార్గము నవలంబించుట సులభము. ప్రజలు స్వరాజ్యోపలబ్ధినిగాంచుట కీమార్గము నవలంబించి. ఏసాధన నవలంభించినను ఈమార్గమునకు భంగముకలుగకుండజూచుట ధర్మము. మఱియొక సంగతినిగూడ గుర్తెరుగవలయును. ప్రబలశ్వా

సములేనిది, ఈప్సితమునీడేర్చదు. దృఢసంకల్పమున్నచో నది తప్పకసిద్ధించును. సంకల్పమునందే తత్సిద్ధిగూడగలదు. సంకల్పము సృష్టికి కారణము. స్వరాజ్యసంకల్పము స్వరాజ్యసిద్ధిని కలిగించును. సంకల్పబలమందుచే క్షీణింపకుండ జూడవలయును. సంకల్పము క్షీణించెనేని, బాహ్యసాధనలన్నిటిని నవలంభించినను ప్రయోజనముండదు. స్వరాజ్యముసిద్ధించునని దృఢముగ భావించిన నది సిద్ధించును. అయ్యది సిద్ధింపదని నిస్పృహజెందిన, సిద్ధింపదు. స్వరాజ్యలక్ష్యమునకును, అహింసాతత్వమునకును, దృఢసంకల్పమునకును, ప్రతిబంధకముగాని సాధనలను మాత్రమే అవలంభింపవలయునని తేటపడుచున్నది. ఈసాధనలు స్వరాజ్యభావ ప్రవర్తకములుగ నుండుట అహింసాతత్వమని గుర్తెరుంగవలయును.

చిత్తరంజనదాసుగారిటుల పలికియుండిరి:—

"స్వరాజ్యము మన జన్మసాంత్ర్యము, ఇదియే

మనవిధి. భూలోకమునందు ఏ రాజ్యమును
స్వరాజ్యమును ప్రసాదింపజాలదు. ఏ రాజ్యమును
దానిని తీసివేయజాలదు. స్వరాజ్యము మన
యందున్నది. ఇదిమనహక్కు, దానిని మనము
అనుభవింపవలయును. ఇతరులుదానిని గుర్తించు
నటుల చేయవలెను. ఇదిమనవిధి"

ప్రజావళి యందంతర్గర్భితమైన స్వరాజ్య
మును బహిర్గతము గావించుటయే, నాయకుల
ప్రధానధర్మము. బహిర్గతము జేయునపుడు, స్వ
రాజ్యోత్సాహమును సక్రమమార్గముల బ్రవే
శింపజేయుటకు వారుపాటుబడుట ధర్మము.
అంతియగాని, తమయందులేని స్వరాజ్యభావ
మును యితరులు జొప్పింపజాలరు. అంతరంగ
మున నున్న స్వరాజ్యభావము ఉత్తేజపూరితమ
గుటకు, ప్రజలకు దుఃఖముకలిగింపని సాధన
లవసరము. దుఃఖమును ధీరులుభరించి కష్టము
నందు సుఖమును గుర్తింపగలరు, తిలకు గాంధి

మొదలగు మహామహులు భారతీయులకష్టముల
ను తమవిగభావించెదరు, ఆకష్టములనుతొలగిం
చుటకు తామాకష్టముల భరించెదరు. మహా
మహులు జేసెడి అఖండత్యాగములు మానవుల
సౌఖ్యమునకు దోడ్పడును. సౌఖ్యములదొలగి
దుఃఖముఆవరింపగనే, దాని నివారణమునకు
మరల నొక మహామహులు బయల్వెడలెదరని
దేశము యెదురుజూచుచుండును. ఈరీతిని దుఃఖ
ముతొలగి సుఖము చేకూరుటకు భగవదంశాసం
భూతులుద్భవించెదరని శాస్త్రములుబల్కుచున్న
వి. ప్రపంచచరిత్రజూచిన నయ్యది మహాపురు
షుల చరిత్రముగ గన్పించుట సహజము. ప్రపం
చమునం దెల్లప్రజలలో నిపుడు నూతనశక్తి యుద్భ
వించినది. ప్రజాపరిపాలనమునకై నూతనాసక్తి
జనించినది. కొలదిమంది పురుషపుంగవుల త్యా
గశక్తిని, ధీబలమును మాత్రమే నమ్ముకుని వాని
పైనాధారపడుటతో జనసామాన్యము సంతృప్తి

పడుచున్నది. ప్రజలుతమ యిచ్ఛనెరవేరవలెనని యు, జనసామాన్యాభిప్రాయము కొనసాగవల యుననియు, పట్టుదలజూపుచున్నారు. ప్రజాశక్తి యెల్లదేశములందు విజృంభించుచున్నది. ఈవి జృంభణము ఆధర్మమగు మార్గముబట్టుటకితర దేశములందవకాశముగలుగుచున్నది. అట్టిదా రుల ద్రొక్కుచుండ హిందూదేశపు ప్రజాప్రబో ధమును నడిపింపవలసిన యావశ్యకత గలదు. హిందూదేశము జాతీయపరిపాలనమున నూతన ధర్మమును ప్రతిపాదింపవలయు. సుధర్మమార్గము ననుసరించుటకు, భారతీయు లెల్లరకు కుతూ హలము గలుగవలెను. ఇందునిమిత్తము కొల దిగనో గొప్పగనో జనసామాన్యము స్వీయశక్తిని గనుపరచుట యావశ్యకము. జనసామాన్య ము త్యాగశీలముగనుబరచుచో, అమ్మితమగు ఫలితము సమకూరును. అత్యాగసమూహమున స్వరాజ్య సందర్శనము గలుగును. స్వరాజ్య

సందర్శనము కొఱకు, భారతవర్షము పరితపించు చున్నది. స్వదేశవ్రతము నాచరించుచున్నది. అహింసాధర్మమును నిర్వహించుచున్నది. స్వా తంత్ర్యసిద్ధికి కాంక్షకలర్పించినది, అఖండతపమాచ రించుచున్నది. ఇమ్మహాతపమున జనులెల్లరు పాల్గొనవచ్చును. స్వాత్మదేశభక్తికి, యెల్ల రును శక్తికొలంది పాటుపడగలరు. అందరి కిని సులభసాధ్యమగు కార్యక్రమము నేర్పర చుటకు, గాంధిమహాత్ముడు దుచే ప్రయత్నించు చున్నారు. కొలదిమంది మాత్రమే జేయ గలిగిన కార్యవిధానమునందు ప్రజలకు శాశ్వతో పయోగముగలుగదు.

— నూతనయుగము —

నూతనయుగము ప్రజాయుగము. మహాపురు షులశక్తి ప్రజలయందే మూర్తీభవింపగలదు. ప్రబలమహాత్ములను వారేసంతరించుకొనవల యును. నూతననిర్మాణమును వారేసాధింపవలెను.

స్వరాజ్యసిద్ధి ప్రజలద్వారా గలుగవలెను, తమ యందిమిడియున్న స్వరాజ్యశక్తిని వారు బయల్పరుపవలెను. ఇందుల కనుకూలించు సాధనమేమియని యోచించుట ప్రకృతధర్మము.

స్వరాజ్యము: గ్రామపంచాయతులు.

స్వరాజ్య లక్ష్యమును మరుగుపరుపక, ప్రజలను దానినుండి వేరుపరుపక, నిరుత్సాహమెంతమాత్రము, గలిగింపని సాధన మవసరము. ప్రజల స్వపరిపాలనశక్తులను వికసింపజేయటకది యనుకూలింపవలయును. దుఃఖమును దూరము జేసి, సుఖమునొసగు నదిగనుండవలయును. ఇంత యేల! స్వరాజ్యానందము నది ప్రసాదింపవలయును. స్వరాజ్యసుఖము ననుభవించు నపుడుగాని, ఆనందముగలుగదు. సంతృప్తియందే సుఖముగలదు. ప్రజలు సంతృప్త హృదయులయినపుడు, వారి త్యాగశీలము వెల్లివిరియును. స్వరాజ్యము ననుభవించుటకు "స్వ" యను భావ

ముద్భవించుట ప్రధానము. నేను, నాది, యను జ్ఞానము, కలిగినపుడుగాని, అభిమాన మేర్పడదు తనకు జెందినది, తనస్వంతము, మానవుడు భావించును. దానిని సంరక్షించుకొనుట కతడుపాటుబడును. తనశక్తినందులకు సంతసపూర్వకముగ వినియోగించును. తనదికాదని తలంచునంతవరకు, మానవునకు దానియందభిమానము గలుగదు. స్వ, పర, తారతమ్యము దెలిసినపుడే, స్వరాజ్యమును గ్రహించుటకు వీలగును. అట్టి తారతమ్యమును ప్రజలు గ్రహించుచున్నారు. తమపాఠశాలలను తామువడుపుకొన ప్రయత్నించుచున్నారు. తమకుగావలసిన వస్త్రములను తామేతయారు జేసికొనిధరించుచు, సుఖముగాంచుచున్నారు. తమవివాదములను దామే పరిష్కరించుకొన జూచుచున్నారు. ఇందుమూలమున వారిస్వపరిపాలన శక్తికొంత వడిన వికసించుచున్నది. దాని నింకను వికసింపజేయుట

యావశ్యకము. స్వరాజ్యము త్వరలో సిద్ధించు
టకు వారియందు "స్వ" యను భావము బల
పడవలయును. ఇందులకొక్క సాధనము గను
పించుచున్నది. వివిధ గ్రామములలో కాంగ్రెసు
సంఘము లేర్పడియున్నవి. ఈసంఘములు నామ
మాత్రములుగనున్నజాలవు. అయ్యవి జీవకళను
జూపవలయును. ప్రజలస్వపరిపాలన సామర్థ్య
మును, ఏకముఖముగను దెచ్చుటకు పాటు
బడవలయును. ఇందుకు గ్రామపంచాయతీ
సంఘములను విరివిగ నెలకొల్పుట ఉత్తమ
మార్గమని తోచుచున్నది. గ్రామపంచాయ
తులు మన దేశమునందు అనాదికాలము
నుండియు బని చేయుచున్నవి. మొదటినుండి
గ్రామమే దేశమునకు బునాదిగనుండెను. గ్రామ
మునందు జాతియు జీవితమున కవసరమగు పరిస్థితు
లేర్పడియుండెను. గ్రామము స్వతంత్రజీవన
మును కొనసాగించుచుండెను. రాజులు మారి

నను, రాజ్యములు మారినను, గ్రామజీవితము
యథాప్రకారముగ కొనసాగుచుండెను. బ్రిటీషు
పరిపాలన మారంభమైన పిమ్మట గూడ గ్రామ
జీవితమునకు ప్రాముఖ్యముండెను. కాని పాశ్చా
త్యనాగరికముతో బాటు, పాశ్చాత్యపద్ధతులు
గూడ ప్రవేశించి, గ్రామజీవితసౌష్ఠవమును తాను
తాను బాడుజేసెను. చిటికిమాటికి పట్టణములకు
నడలవలసిన యవసరము గ్రామజనులకు గలుగు
నటుల పాలనావిధానమేర్పడెను. గ్రామజీవిత
మును ముక్కలచెక్కబరచి, తద్వారా ప్రజలకు
సంతోషోత్సాహమును కలిగింపవలసిన యవసరము గలదు.
గ్రామజీవితసౌష్ఠవమునకు కారణమైన ప్రతిష్ఠాపన
లలో గ్రామపంచాయతులు పేరెన్నికగాంచెను.
గ్రామపంచాయతులు, ప్రజేచ్ఛననుసరిం
చుచు, స్వపరిపాలనమున కాధారభూతములై యుం
డెను. ప్రాచీనకాలమున స్వపరిపాలనా ప్రతిష్ఠాపనలు
దేశమున వెల్లివిరియుచుండెననుట కాధారములన్

కములుగలవు. వానినిటనుదహరింపనవసరములేదు కాని గ్రామమును జాతీయజీవితమునకు మూల బునాదిగజేయుట యావశ్యకమని భావింపవలెను. ఇందుకు గ్రామపంచాయతీ ప్రతిష్ఠాపనలను పునరుద్ధరింపవలయును. గ్రామకాంగ్రెసుసంఘము లీపనిలో నిమగ్నములై యుండుట భావ్యము. గ్రామపంచాయతులకు, ప్రజల విశ్వాసమును చూరగొనిన ప్రముఖులను సభ్యులుగ నెన్నుకొనుట ముఖ్యము. ఎన్నికలు తిన్నగ కొనసాగునటుల, కాంగ్రెసుసంఘములు కట్టుదిట్టములు చేయవలయును. పంచాయతీసభ్యులు గ్రామజీవితమును సౌష్ఠవముగావించుటకు పాటుబడవలయును. గ్రామప్రజలస్వశక్తిని విజృంభింపజేసినకొలదియు, గ్రామజీవితము సౌష్ఠవముగాంచును. సహాయనిరాకరణోద్యమము బడయుటకు స్వయంసహాయము నాధారపరుచుకొనవలెనని గాంధిమహాత్ముడు బోధించియుండెను. నిరాకరణముతో

పాటు నిర్మాణముకూడ జరుగుచుండవలయును. నిరాకరణము ప్రజల మనములను పరులనుండి తమవంకకు మరలించును. పరాశ్రయభావము నుండి తప్పించును. నిరాకరణమునగలిగిన స్వాభిమానము, నిర్మాణమునందు వికసింపవలయును. స్వశక్తి పలుతెరంగుల తన తేజోపుంజమును ప్రసరింపజేయవలయును. గ్రామపంచాయతులు, ప్రజాశక్తిని బహిర్గతము జేయగలిగినపుడు గ్రామప్రజలు స్వరాజ్యానందమును అనుభవించెదరు. గ్రామప్రతిష్ఠాపనలు తమవియని భావించెదరు. వానిపై నత్యంతాభిమానము జూపెదరు. వానిని సంరక్షించుటకు కడుసంతసముతో పాటుపడెదరు. స్వ, పర, భేదమపుడు వారికి ప్రత్యక్షముగ గోచరించును. అంతట వారికి స్వరాజ్యోపలబ్ధిగలుగును. కాంగ్రెసుకార్యక్రమమును గ్రామప్రజలు కొనసాగించినగాని, అది విజయముబడయదు. మద్యపానదురభ్యాసమును పారదోలుటలో, గ్రామ

ప్రజలు జూపిన యుత్సాహము బట్టి వారి దేశభక్తిని
కనుగొనవచ్చును. శాసనసభల యెన్నికలను
యెన్నికలను బహిష్కరించుటలో, గ్రామప్రజలు
కనుబఱచిన కార్యోత్సాహము విస్మయము గలుగ
జేసెను. విదేశవస్త్ర బహిష్కారమును, స్వదేశ
వస్త్ర నిర్మాణమును, కొనసాగించుటలో గ్రామ
ప్రజలు ప్రశంసార్హముగ పాటుపడుచున్నారు.
వారి నిర్మాణసామర్థ్యమును పెంపుచేసిన కొలదియును,
విశాలకర్మోద్యమము, సఫలత జెందును. గ్రామ
పంచాయతులు ప్రజాశక్తిని ఏకముఖముగను
తెచ్చి గ్రామజీవితము స్వరాజ్యసాధమున కాధార
భూతముగ జేయగలవు. గ్రామపంచాయతులు
జేయదగు పనులలో కొన్నింటిని చెప్పవచ్చును.
గ్రామమునందివి, నూలు వడకుటయు, నేత నేయుటయు
వృద్ధిజెందింపగలవు. కరవును దొలగించి, గ్రామ
ప్రజలకు మూలమున అన్నవస్త్రములను సమకూ
ర్చగలవు. ప్రాణపోషణమునకు ఆధారముగ లుగని

[illegible]చుల, ప్రజతే కార్యమునకు బూనుటకును శక్తి
యుండదు. దుర్భరదారిద్ర్యమునందు, క్రియాశక్తి
సామాన్యముగ విజృంభింపదు. జాతీయవిద్య నెల
కొల్పి దానిని పోషించుటకు, గ్రామపంచాయ
తులు, యెంతయేని యుపకారక వచ్చును. ప్రభుత్వ
విద్యావిధానమును బహిష్కరించుటకు, దానితో
బాటు జాతీయ పాఠశాలలు వెలయుట అవస
మని వేరుగ దెలుప నవసరము లేదు. జ్ఞానసముపా
ర్జనమునకు విద్యతోడ్పడును. యుక్తాయుక్త వివే
కజ్ఞానమును విస్తృతి సేయును. ప్రజలహృదయకో
మలత్వమునది వికసింపజేయును. జాతీయ భావప్ర
వర్ధనమునకు జాతీయవిద్య అక్కరకువచ్చును.
జాతీయకళలను పోషించుటకేమి, జాతీయసాంప్ర
దాయములందును, జాతీయచారిత్రమునందును,
ప్రజలకభినివేశము గల్గించుటకేమి, జాతీయమహా
త్ములకు ప్రోత్సాహము గలిగించి వానిగౌరవమును
[illegible]నిలబెట్టుటకేమి. జాతీయవిద్యావ్యాప్తి

జాతీయపాఠశాలలను స్థాపించుట లాభకరమని సూచింపననవసరము. ఇట్టి కార్యమునకు గ్రామపంచాయతులు పూర్వకాలమునుండియు ప్రజల వివాదములను పరిష్కరించుచుండెను. అట్టిపనులనివి మరలనిర్వహింపవలెను. సాంఘికైకమత్యము స్వపరిపాలనమునకు బలమునిచ్చును. గ్రామప్రజలలో కక్షలుప్రబలి ఐకమత్యమునకు వేరుపురుగ తొల్చెను. వ్యాజ్యముల జూదములలో ప్రజలు తమధనమును మానమును కోల్పోవుచున్నారు. ఇల్లునుగుల్లచేసికొనుచున్నారు. మనఃస్పర్థలుబలమై, కక్షలు తరములవరకు నిలిచిపోవుచున్నవి. గ్రామములలో నైకమత్యము బలపడి, దృఢసంఘీభావము గుదురవలెనన్న, పోరాటములంతరింపవలెను, కక్షలు మాసిపోవలెను. గ్రామమునందు జనించెడి వివాదములు, ఊరుదాటకుండనందునెడల, పంచాయతులు వివాదపరిష్కారమున కెంతయు తోడ్పడగలవు. ప్రజలకు

పంచాయతుల యెడనుండెడి లక్ష్యము చేతనేమి ప్రజలహృదయమును గనుగొనుటకు పంచాయతులకుండెడి సౌకర్యముల మూలముననేమి, ప్రాచీనకాలమునుండియు అనుశ్రుతముగవచ్చుచున్న సాంప్రదాయముల మూలముననేమి, పంచాయతులనిర్ణయమునకు ప్రజలు బద్ధులయ్యెదరు. కక్షలును, తగాదాలును, యిందుమూలమున సమసిపోయి ప్రజలకు సౌఖ్యమునొసగును. పల్లెనుండి పట్టణన్యాయస్థానములకు వ్యాజ్యములు బోకుండునటుల, పంచాయతులు కట్టుదిట్టములజేయునెడల, నిరాకరణ కార్యక్రమమునందలి, న్యాయస్థానబహిష్కారాంశము అవలీలగ కొనసాగును. పంచాయతులమూలమున న్యాయనిర్వహణము, సక్రమముగకొనసాగును, సంఘనిర్మాణమునకు ప్రోద్బలమొసగును. న్యాయవాదులనపుడు తమవృత్తిని మానుకొనుడని బ్రతిమాలుట కవసరముండదు. కేసులులేనియెడల వారంతట వారేనిరా

రణమును వలంబించెదరు. పంచాయతులు, తగా
దాలదీర్పుటలో హిందూదేశమునం దనాదినుం
డియు పేర్వడసియుండెను. పంచాయతులింకను
గ్రామారోగ్యమును కాపాడుటకు కృషిసలుపగ
లవు. శాంతిస్థాపనకు చక్కగ నేర్పాటులజేయగ
లవు. ప్రజలస్వపరిపాలనాశక్తి యేయేవిధముల
బహిరంగమగునో, ఆయావిధముల ప్రజలకు ప్రో
త్సాహముకలిగించుటకు పంచాయతులెంతయేని
ప్రయత్నింపగలవు. పంచాయతీ ప్రతిష్ఠాపనకు
ప్రజలది. ప్రజాశక్తి దానిద్వారా బహిర్గతమగుట
సులభసాధ్యము. గ్రామములు అంతరంగిక
స్వపరిపాలనము ననుభవించుచు, పట్టణములకు
మార్గదర్శకముగనుండగలదు. గ్రామము చక్కబ
డిన మండలములు బాగుపడును. మండలములు
చక్కబడిన, రాష్ట్రములు బాగుపడును. రాష్ట్ర
ములద్వారా దేశమంతయు, స్వపరిపాలన సౌఖ్య
మనుభవించును. కాంగ్రెసు రాష్ట్రములు భాషా

ప్రయుక్తము లగుటంజేసి, గ్రామజీవనము రా
ష్ట్రజీవనమునకు మాదిరిగ నుండుట సులభము.
గ్రామములనుండి పట్టణములవరకు జాతీయజీవి
త మేకధారగ ప్రవహించును. గ్రామజీవితము,
పట్టణజీవితమును రసవంతము గావించినను, నూ
తనపరిస్థితులలో తనమాధుర్యమును కోల్పోవదు.
తనసహజశక్తివలన, గ్రామము జీవితమాధుర్య
మునింకను పెంపుజేసికొనును. గ్రామజనులు
మోటువారలనియు, అనాగరికులనియు, గ్రామ
ములు నాగరికులకు వాసయోగ్యములుగా
వనియు యిపుడు వ్యాపించిన దురభిప్రాయము
తొలగిపోయి గ్రామములందే హైందవ జాతీయ
తను పరిశుద్ధ రూపముతో జూడవచ్చునని,
త్వరలో గోచరింపకమానదు. ప్రజాశక్తి గ్రామ
ములనుండి రాష్ట్రములకును, రాష్ట్రములనుండి
దేశమునకును వ్యాపించి నిండుకళతో తేజరిల్లక
మానదు. కాంగ్రెసు కార్యక్రమానుసార
ముగ గ్రామకాంగ్రెసు సంఘములు స్థాపిం

పబడినను, గ్రామజీవిత సౌష్ఠవమునకవి యింతవర
కును పాటుబడి యుండలేదు. పట్టణములనుండె
డి కాంగ్రెసు ప్రచారకులరాకకొఱకు స్వాతి
వానకై ముత్యపు చిప్పలవలె నెదురుచూచు
చుండు నంతవరకు గ్రామములకు స్వతంత్రశక్తి
యులవడదు. పరులపై నాధారపడియుండుటవలన
గ్రామములు సత్వరాభివృద్ధిగాంచనేరవు. గ్రామ
ములు వానియంతట నవియే పెరుగవలెను.
గ్రామములు నిర్మాణశక్తిని జూపుటకు కాంగ్రె
సుసంఘములు ప్రోత్సాహపరుపలేదు. ప్రస్తుతస్థితి
ప్రజలలో నావేశము గలిగించుటకుమాత్రమే తో
డ్పడుచున్నది. ఆవేశము బుద్బుదప్రాయముగ
నుండును. ఏపంజాబు వ్యవహారమో, కిలా
ఫాత్ వ్యవహారమో, మరియేయితర తాత్కా
లికసమస్యయో ప్రజల దృష్టిపథమునుండి మరుగ
యినపిమ్మట ప్రధానలక్ష్యమగు స్వరాజ్య సిద్ధి
గూడ ఆవేశముతో బాటు మరుగుగావచ్చును.

అట్టిసమయమున దేశము సల్పినత్యాగము, బూడి
దలో పోసిన పన్నీరువలె పరిణమించును. తాత్కా
లికావేశము స్వరాజ్యలక్ష్యమును ముందునకు
దెచ్చినను, లక్ష్యమును మరచినచో, దేశము
యెండమావులవెంటదిరుగాడుట సంభవించు
ను. తనలోపలను వెలుపలనుండి నిబిడీకృతమై
యున్న ఆకసమును కనుగొనజాలక, దానికొఱకు
బరుగులిడెడి వానికి, ఆకసమెప్పుడును, దూరము
నకు జనుచునేయుండును. ఇటులనే తనయం
దును, తన గ్రామమునందును, స్వరాజ్యమును
చూడజాలని వారికిని, స్వరాజ్యమెప్పుడును దూ
రముననేయుండును. అట్టివానికి సత్వరస్వరా
జ్యసిద్ధిగగనకుసుమమగును. కావున స్వపరిపా
లనమునకు గ్రామజీవితము దోహదమొసగున
టుల వెంటనే యేర్పాటుజేయుట అవసరము.
ఇందులకాధారభూతముగనుండుటకే గ్రామపం
చాయతీ ప్రతిష్ఠాపనము సూచింపబడినది. దీని

వలె మరియొక ప్రతిష్ఠాపన మక్కరకు రానేరదు. ప్రజల నడవడికిని, సాంప్రదాయములకును, ఈప్రతిష్ఠాపనము, అనుగుణ్యముగ నుండును. సంపూర్ణమునకు చోటీయకుండ, గ్రామజీవితము నిర్దిక్కోణసాగించును, ప్రజల స్వపరిపాలన శక్తిని వెల్లడించుట కిదిమిగుల యనుకూలముగనుండును. పలు ముఖముల బ్రవహించెడి ప్రజాశక్తి నేకముఖమునకు దెచ్చి స్వరాజ్య లక్ష్యమువంకకు, దానిని కేంద్రీకరింపజేయును. ఈయేర్పాటుగావించుటకు కాలమెంతయో పట్టదు. కాంగ్రెసు సభపై ప్రజలకిపుడత్యంతమగు భక్తిగలదు. కాంగ్రెసుసంఘ మాదేశించిన యెడల, దేశమందంతటను, నెలకొనియున్న గ్రామసంఘములు, సత్వరముగ నీకార్యము నిర్వహింపగలవు. ప్రజలీబాధ్యత నత్యంతాసక్తితో గైకొనెదరనుటకు సందియము లేదు. స్వరాజ్యోత్సాహముగాలి రూపమున నెగిరి పోవుటకన్న క్రియారూపమున నెక్కుడు

శాశ్వతముగ నిలచియుండిన ప్రజలలో సంతసమధికమగును. గ్రామపంచాయతుల యాజమాన్యమున నెలకొనెడిజాతీయ ప్రతిష్ఠాపనలు, తమవియనియు, తమసామర్థ్యమునవి వెల్లడించుచున్నవనియు, స్వపరిపాలనమునకవి ఆధారములగుననియు, గ్రామజీవితము నవిసౌష్ఠవము గాంచుననియు, ప్రజలకు గోచరించెనేని, వారియందభిమానమేర్పడును. ఆప్రతిష్ఠాపనలను పెంచిపోషించుటకువారికి కుతూహలము గలుగును. నాది, యను భావము ప్రజలమనముల నావహించి, స్వ, పర, భేదము నిదర్శనపూర్వకముగ గోచరించును. అట్టితరుణమున స్వరాజ్యము వారికి గోచరించుట కాటంకమేముండును? ప్రజలకు స్వరాజ్యము స్ఫుటమగునపుడు, పాలకవర్గము గూడ దానిని తప్పకగుర్తించెదరు. అట్టితరి, ప్రజలుగాంచిన స్వరాజ్యోపలబ్ధిని వారుదొలగింపజాలరు. ప్రజలకపుడు స్వశక్తి నిజరూపములో

వెల్లడియగును. జాతీయప్రతిష్ఠాపనలు స్వీయ శక్తినిబహిరంగము జేయుచున్నటుల గనుపించు ను. ఆప్రతిష్ఠాపనల కెట్టియవాంతరము వాటిల్ల కుండవారు జాగరూకతతో బ్రవర్తించెదరు, వానిని గాపాడుటకు పలువిధముల గృషిసలిపెదరు. వాని ద్వారా జీవితసౌఖ్యము ననుభవించుచు, సంతృ ప్తిగాంచెదరు. సంతృప్తియందే నిజసౌఖ్యము గలదు. స్వరాజ్యసౌఖ్యమును వాని ద్వారా ననుభవించెదరు. వారియందుండెడి పరాధీన భావమపుడు తొలగిపోవును. పరులనాశ్రయింప నవసరముండదు. పరాధీనతగాని, స్వరాజ్యము గాని తమయందే గలవని, వారికపుడు దెలిసి వచ్చును. పరాధీనత భ్రమతో గూడుకొని యున్నది. భ్రమవలన నది యుద్భవించుచున్నది. తాము శక్తిహీనులమనుకొను ప్రజలకు, శక్తి యుండనేరదు. పరుల నాశ్రయించిన గాని దాము జీవింపజాలమనుకొనువారికి అటులనే ద్రో

చును. వారినావరించిన భ్రమవీడిన, స్వశక్తి వెల్లడి యగును. ఆత్మోపలబ్ధిగలుగును. తమనుదా గుర్తింప మొదలిడుదురు. వ్యక్తులకుగాని, జాతు లకుగాని ఈన్యాయము వర్తించును. గ్రామ పంచాయతులు, స్వపరిపాలనమునకు ప్రజలు అనర్హులను భ్రమనుండి వారిని తప్పింపగలవు. స్వరాజసిద్ధిని గలిగింపగలవు. ప్రజలు స్వతంత్ర శక్తిని గుర్తించినపిమ్మట, వారి కానందమునందు గలుగును. ఆనందమునందు స్వల్పకష్టములుగలిగి నను వానినిపాటింపరు. అవియే దుఃఖసమయ మునందు కొండలవలె దాటరానివిగ దోచును. స్వశక్తిగోచరింపనంతవరకు ప్రజలు దుఃఖమున మునింగెదరు. దుఃఖనివారణమునకు వారికి సం తసమును గలిగించెడి మార్గముజూపుట లాభక రముగాని, భేదమునింకను వృద్ధిజేసెడి మార్గము జూపుట లాభకరముకాదు. మాయపడి స్వసా మర్థ్యము ప్రజలకు గోచరించిన పిమ్మట వారికి

సౌఖ్యమబ్బును. ఆపిమ్మట ప్రజలకుదారి జూప నవసరములేదు. వారియంతట వారే ముందుకు నడువనేర్తురు. ధీరులుకొలదిమందికోరి పలుకష్టములకోర్చిత్యాగముల సలుపునప్పటికన్న ప్రజలెల్లరు స్వశక్తినిజూపి దానివలన గలిగెడి లాభనష్టములకు బాధ్యతనహించునపుడు, స్వరాజ్యసిద్ధిత్వరలో గలుగునని విశ్వసింపవచ్చును. ప్రజాయుగధర్మమున కీమార్గము లనుకూలముగనుండును. ముప్పదికోట్ల భారతీయులు తమనిశ్చయము నీరీతి నివ్యక్తపరచుచున్నపుడు పాలకవర్గము, సత్వరస్వరాజ్యసిద్ధి కాటంకముగలుగజేయ బూనదు. ఒకవేళ అందుకు పాల్పడినను, లాభముండదు. గ్రామములునుపట్టణములును, ఆంతరంగికస్వపరిపాలనమును జాతీయప్రతిష్ఠాపనల ద్వారా, కొనసాగించుచున్నపుడు, రాష్ట్రములును, దేశమును, స్వపరిపాలనోత్సాహ పూరితములగును. స్వపరిపాలనము దేశమునందొకమారు ప్రతిష్ఠితమైన

పిమ్మట దానిని తొలగించుటకొకిని సాధ్యముండదు. ప్రజలు స్వరాజ్యము ననుభవింప నిశ్చయించిన, దానికాటంకముండదు. ఎవరి మోక్షము వారి హస్తములందుగలదు. తనను దాగౌరవించుకొనువారి నితరులును గౌరవించదరు. స్వశక్తిని కనుగొని, దానిని నిదర్శనపూర్వకముగ వెల్లడించి స్వపరిపాలన సౌఖ్యమును గాంచెడి హిందూదేశస్వాతంత్ర్యమును, ఆంగ్లదేశము అప్రయత్నముగ గుర్తించును. హిందూదేశపు ఆత్మగౌరవమును, ఆంగ్లదేశమపుడు గౌరవించును. లేకున్నను, స్వరాజ్యసిద్ధి హిందూదేశమునకపుడు గలుగక తీరదు. స్వరాజ్యము నీవిధమున సంపాదించుట సులభసాధ్యము.

కాంగ్రెసు కమిటి తీర్మానము.

స్వరాజ్యప్రాప్తికి స్వయంకృషి సాధనములనరయుచున్న అఖిలభారతీయ కాంగ్రెసు సంఘము

యధికముగ నుండవలయును. స్వరాజ్యప్రతిష్ఠా
పనలమూలమున నిర్మాణశక్తి బహిర్గతమగును.
జనసామాన్యమీశక్తిని కనుపరచినగాని, కాం
గ్రెసుసంఘ తీర్మానము ఫలప్రదము గానేరదు.
కాంగ్రెసుసంఘతీర్మాన సాఫల్యము గ్రామసంఘ
ముల ప్రయత్నసౌష్ఠవము ననుసరించియుండును.
స్వప్రయత్న సౌష్ఠవమునకు సంకల్పబలముండుట
యవసరము. ఈబలమును సమకూర్చుటకు
గ్రామపంచాయతుల కృషిసలుపగలవు. పంచా
యతులు శ్రద్ధతోపాటుబడినకొలదియు స్వరాజ్య
స్థాపనము చేరువకువచ్చును. ఆత్మవిశ్వాసము
కలిగినచో ఎట్టియవాంతరములయినను సూర్యుని
ముందరమంచువలె కరిగిపోవును. అట్టి విశ్వా
సము జనసామాన్యమున కలిగినగాని స్వరాజ్య
సిద్ధికలుగదు. కాంగ్రెసుసంఘోద్దేశము నెరవేరదు.
స్వరాజ్యసంసిద్ధత నేజాతిచూపునో ఆజాతియొక్క
స్వాతంత్ర్యమును పాలకులుగుర్తించి, గౌరవించి

తీరెదరు. నాయకులు లేకున్నను ప్రజలకీయుద్య
మమును నడుపగలశక్తి గలదని వారికిదోచనేని,
అవిమ్మట స్వరాజ్యసిద్ధికి నిరోధముగలిగింపబూ
నరు. అందుచే ప్రజలే స్వరాజ్యోద్యమమును
నిర్వహింపవలసిన యగత్యము గలదు. వివిధ
రాష్ట్రములును ఏయేపద్ధతుల నవలంభించినను,
ప్రజాసామాన్యము వానిని సులభముగ నవలం
బింప వీలుండవలయును. జనసామాన్యము స్వ
రాజ్యోత్సాహము జూపనిచో, దేశమునకు లాభ
ముగలుగదు. ప్రజలకీయుద్యమము బోధపడి
నది. అందుచే వారి యిష్టము కనుగొని, ఆమా
ర్గమున వారిని నడువనిచ్చుట భావ్యము ప్రజా
భీష్టము కనుగొనక వారిపైన నేవైన పద్ధతు
లను జొప్పించిన వారు వానిని మనస్ఫూర్తిగ నవ
లంభింపనిచో స్వరాజ్యసిద్ధి కాటంకము
కలుగును. స్వరాజ్యసిద్ధికి పాలకులనుండి
వచ్చెడి యాటంకములకన్న లోపలనుండి బెరిగెడి

నిరోధములేకుండు ప్రతిబంధకములుగ నుండగల
వు. ప్రజాభీష్టమును గ్రామసంఘముల ద్వారా
సులభముగ కనుగొనవచ్చును. గ్రామప్రజలకు
నిరుత్సాహము కలిగింపని కార్యక్రమము నవలం
బించుటయుక్తము. ప్రజాభీష్టమును కనుగొనుట
వలన, వారియందలి స్వరాజ్యసంకల్పబల మెంత
వరకు గలదోకూడ తెలియగలదు. సంకల్ప
బలముబట్టియే దేశసంసిద్ధత వ్యక్తమగును గ్రా
మము నాధారముగ గైకొనినచో స్వరాజ్యసాధన
మునకు మంచిబునాదులేర్పడను. గ్రామములు
సంసిద్ధత జూపినయెడల మండలములును, మండ
లములు సంసిద్ధత జూపినయెడల రాష్ట్రములును,
రాష్ట్రములు జూపినయెడల దేశము సంసిద్ధ
తనుజూపును. శాసనోల్లంఘనయనిన పరాధీన
తను గుర్తింపకుండుటయును విశాలార్థమును గ్ర
హించినయెడల, స్వరాజ్యసిద్ధిభావసంశుద్ధిపైనెక్కు
డుగనాధారపడియుండుననుసత్యమును గ్రహిం

పవచ్చును. జనసామాన్యప్రబోధము వలననే
స్వరాజ్యము సిద్ధించును. జనసామాన్య హృద
యమునుండి ఏకభావము బ్రవహించునపుడు స్వ
ల్పత్యాగముతో నెంతటి కార్యమునయినను సాధిం
పవీలగును. భావబలమునకు సరియగు సదిం
కొకటి యుండదు. దానిని బట్టియే కార్యబల
ముండును. భావప్రాబల్యము వ్యక్తమగునేని
కాంగ్రెసులక్ష్యము వెంటనేసఫలముగాంచగలదు.
ప్రజలింతవరకు జూపనట్టియు ఇకముందుజూపు
నట్టియు త్యాగముక్రమమార్గముల ప్రవహించిన
స్వరాజ్యసిద్ధి కలిగింపకమానదు. వానినటుల
ప్రవహింపజేసెడి బాధ్యత ప్రతిరాష్ట్రముపైనను,
ప్రతిమండలముపైనను, ప్రతిగ్రామముపైనను,
నిలిచియుండుటచే ఎల్లరును తమ తమ బాధ్యత
లనుగుర్తెరింగి, స్వతంత్రబుద్ధినుపయోగించి, దూర
దృష్టితో కలసి బనిచేయుట యవసరమగుచున్నది.
సత్వరస్వరాజ్యసిద్ధి త్వరలో గలుగునని ప్రజలు

విశ్వసించుచున్నపుడు, వారి దృఢనిశ్చయము భావరూపమునను కార్యరూపమునను వెల్లడియగుట యవసరము. బర్నార్డుషాగారు ఈజిప్టు దేశీయులకు హితమొసగుచు, ఈజిప్షురజాతియొ గలదని చెప్పినంతమాత్రమున ప్రయోజనము లేదనియు, తామొకజాతివారమని భావించి కృషి సలుపవలయుననియు, ఇటీవల హెచ్చరించియుండిరి. ఇటులనే భారతీయులు స్వరాజ్యముబడయుటకు స్వతంత్రజాతిగ భావించుకొని కృషి సలుపవలయును. ఈరీతిన హిందూదేశము తన సంకల్పబలమును కనుబఱచుచున్నపుడు స్వరాజ్యముసిద్ధించును. ఆంగ్లదేశము దేశస్వాతంత్ర్యమును తప్పకగుర్తించి గౌరవింపకమానదు. ఉభయదేశములకును నిజసహకారము అపుడు గుదురును.

ఉపసంహారము.

స్వరాజ్యసంపాదనాభిలాషలో, హిందూ

దేశము తనయున్నతాదర్శమును విడకుండ జూడవలయును. పారమార్థికాశయమునకు భంగముగలుగకుండుటకు, ధర్మమార్గమునేమాత్రమతిక్రమింపకుండ పాటుబడవలయును. అహింసాదీక్షనుండి యేమాత్రము వదలకుండ, గమ్యస్థానము జేరవలయును. ప్రపంచపునర్నిర్మాణమునకు, భారతదేశ స్వరాజ్యసిద్ధి మూలాధారముగ నుండగలదు. హిందూదేశ మొసగెడి ఆధ్యాత్మిక సందేశముకొఱకు ప్రపంచము వేచియున్నది. ఈమహాకార్యనిర్వహణమునకు, భారతభూమి తన కాళ్లపై తాను నిలుచుట, ముందుగ నవసరము. ఈయవసరము కొఱకే దేశము స్వరాజ్యసిద్ధిని, వెంటనేబడయనభిలషించుచున్నది.

పరుల సంకల్పమును తనసంకల్పముతో మేళగింపుజేయుటకు, నూతనయుగప్రతిష్ఠాపించెడి శ్రీమన్నారాయణుండు భారత వర్షాభిలాషను సఫలము కావింపకమానడు.

ఓం తత్సత్.

పఠింపతగిన

గ్రంథములు.

1. కేవరుప్రధాని 0-6-0
   కోలవెన్ను రామకోటీశ్వరరావుగారిచే వ్రాయబడినది.
2. మహారాష్ట్రవీరులు 0-4-0
   కోలవెన్ను రామకోటీశ్వరరావుగారిచే విరచితము.
3. గాంధి మహాత్ముని జీవితచరిత్ర 1-8-0
   మానికొండ సత్యనారాయణశాస్త్రి విరచితము.

ఈగ్రంథములన్నియు నవయుగ గ్రంథమాల కార్యస్థానమున దొరుకును.

నవయుగ గ్రంథమాల

గుంటూరు.

—:0:—

1. భారతస్వాతంత్ర్యము.

ఇంక భారతదేశమునకు సహాయనిరాకరణము తప్ప వేరొక మార్గములేదని మానవశ్రేష్ఠులగు సి. ఎఫ్. ఆండ్రూస్ గారు ఘంటాపథముగ వ్రాసిరి. ప్రతిఆంధ్రుడు చదివితీరవలయును. వెల 0 3 0

2. అరవిందఘోషు జీవితము

వంగనాయకుడు రామచంద్రరావుగారిచే [illegible] అరవిందుని జీవితమును, ఆమహాపురుషుని [illegible] చరిత్రను దెల్పుచు, స్పష్టముగను సులభగ్రాహ్యముగను వ్రాయబడినది. వెల 0 5 0

3. శాసన తిరస్కారము.

తెల్లాప్రగడ రామారావుగారిచే విరచితము. శాసన తిరస్కారమును చేసినవారు, దానిసందర్భములలో నవలంబింపవలసియుండిన సమగ్రముగా వ్రాయబడినది. శాసనతిరస్కారమునకు భారతదేశమునందంతట నిట్టిగ్రంథ మింతవరకు [illegible] పఠింపదగినది. మొత్తము 40 పుటలు వెల 0-2-0

4. మహాత్మాగాంధీ జీవితము.

వేమూరి రామమూర్తిగారిచే రచియింపబడినది. 40 పుటల గ్రంథము. ఇందు [illegible] వివరింపబడినది. మహాత్మాగాంధీగారిని గురించి తెలుగున వ్రాయ బడ్డ [illegible] విపులముగ వర్ణింపబడినది. వెల 0-2-0

ఇట్లు,

సంపాదకుడు,

నవయుగ గ్రంథమాల.

గాంధీపేట,

గుంటూరు.

END OF
TITLE